ప్రజాశక్తి

బుధవారం 17 సెప్టెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

సమ్మిట్ల హంగామా..!

◆ కూటమి హయాంలో విశాఖలో వరుస బిజినెస్ మీట్లు

◆ నేడు హాజరు కానున్న సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం విశాఖ నగరంలో జరిగే సమ్మిట్లలో పాల్గొననున్నారు. గడిచిన 20 రోజుల్లో చంద్రబాబు మూడుసార్లు విశాఖకు వచ్చి వెళ్లారు. పలు బిజినెస్ సమ్మిట్లలో పాల్గొన్నారు. 2024 ఎన్నికల్లో ఆయన గెలిచి అధికారం చేపట్టాక 2014లో మాదిరిగానే విశాఖను సమ్మిట్లకు వేదికగా చేసుకున్నట్లు స్పష్టమవుతోంది. బుధవారం ఉదయం 11 గంటలకు విజయవాడ నుంచి ఆయన విశాఖ నేవల్ కోస్టల్ బ్యాటరీ వద్దకు విమానంలో రానున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ఆర్‌కె బీచ్‌లోని ఎయు కన్వెన్షన్ హాల్‌కు విచ్చేస్తారు. అక్కడ వుమెన్ అండ్ చిల్డ్రన్ హెల్త్ స్క్రీనింగ్ శిబిరాలను సందర్శిస్తారు. 12 గంటలకు అక్కడే స్వస్త్ నారీ శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళ్తారు. అక్కడ 3 గంటల నుంచి 4.30 గంటల వరకూ సిఐఐ ఆధ్వర్యాన జరిగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి) బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొంటారు. ఆ తర్వాత నెదర్లాండ్స్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు.

ఇంకా ఇద్దరు కేంద్ర మంత్రులు

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సమ్మిట్లకు హాజరవుతున్నారు. ఆమెతో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విచ్చేస్తున్నారు. వారిరువురూ అక్కడ ప్రసంగించనున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన సెక్రటరీలు ఈ సమ్మిట్లకు హాజరుకానున్నారు. సిఐఐ ఎపి ఛైర్మన్ మురళీకృష్ణ గన్నమని, కేంద్ర పరిశ్రమలు, వాణిజ్యం, మౌలిక వసతులు, పెట్టుబడుల కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ ఈ సమ్మిట్‌లో ప్రసంగించనున్నారు.



సమ్మిట్‌కు హాజరుకానున్న చంద్రబాబు, నిర్మలా సీతారామన్

అంతా.. హంగామానే..

చంద్రబాబు విశాఖను కేవలం సమ్మిట్ల నిర్వహణకే ఎంచుకుంటారన్న పలువురి వ్యాఖ్యలు నిజం చేసేలాగ దేశ, విదేశీ ప్రతినిధులతో ఇంటరాక్షన్లు జరుగుతున్నాయి. గతంలో నోవోటల్‌కు పరిమితమైన ఇలాంటి ప్రత్యేక సమ్మిట్లు ఈసారి రాడిషన్ బ్లూకు మారడం ఒక్కటే తప్ప మిగతా అంతా గత హంగామే. విశాఖలో నానాటికీ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలు, ఫ్లై ఓవర్ ప్రాజెక్టులు, రైల్వే జోన్, మెట్రో రైల్ వంటి కీలక ప్రాజెక్టులపై సరైన సమీక్ష మిగతా 2లో..

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

అదాని సిమెంట్ యూనిట్‌కు

భూ కేటాయింపులు రద్దు చేయాలి

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

పెదగంట్యాడలో అదాని గంగవరం గ్రైండింగ్ సిమెంట్ యూనిట్‌కు భూ కేటాయింపులు, అనుమతులు రద్దు చేయాలని, జనావాసాలకు దూరంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి. కుమార్, వి.కృష్ణారావులతో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాలోని పెదగంట్యాడ మండలం సర్వే నెంబరు 97పి, 98, 99పి, 101పిలో సుమారు 20 ఎకరాల భూమిని అదానీ మెస్సర్స్ అంబుజా సిమెంట్స్ లిమిటెడ్‌కు గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటుకు కట్టబెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడుతోందన్నారు. అందుకు అక్టోబరు 8న ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రకటన విడుదల చేసిందన్నారు. సాగరతీరం, స్టీల్‌ప్లాంట్, జనావాసాలకు మధ్య ఈ పరిశ్రమ ఏర్పాటు వల్ల పెదగంట్యాడ, గాజువాక, గంగవరం, మల్కాపురం పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న సుమారు 12 లక్షల మంది ప్రజల ఆరోగ్యాలకు, జీవరాశులకు హాని జరుగుతుందన్నారు. ఈ పరిశ్రమ మిగతా 2లో..

వృద్ధుడు దారుణ హత్య

▶ వార్త 3లో..

బల్క్ డ్రగ్‌పై భగ్గు

▶ వార్త 7లో..

భాగస్వామ్య సదస్సుకు పటిష్ట ఏర్పాట్లు

▶ వార్త 2లో..

అనకాపల్లిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న విఒఎలు

కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

విఒఎల ర్యాలీ, ధర్నా వార్త 5లో..

కెజిహెచ్‌లో నవజాత శిశువుకు అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్‌లో నవజాత ఆడ శిశువుకు అరుదైన శస్త్ర చికిత్సను మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. వైద్యులు అందజేసిన సమాచారం ప్రకారం.. ఎఎస్ఆర్ జిల్లా జి.మాడుగుల మండలం జి.కొత్తూరుకు చెందిన వండలం శ్రీనివాసు, సత్యవతి దంపతులకు ఈ ఏడాది జూలై 31న గెమిలి పిహెచ్‌సిలో జన్మించిన నవజాత ఆడ శిశువు తలవెనుక భాగంలో పెద్దగడ్డ ఉందని అక్కడ వైద్యులు కెజిహెచ్‌కు రిఫర్ చేశారు.ఎంఆర్ఐ స్కాన్‌లో శిశువుకు జెయింట్ ఆక్సిపిటల్ మెనింజోఎన్సఫలోసిల్ ఉందని గమనించి కెజిహెచ్ న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రేమ్‌జిత్‌రే అధ్వర్యంలో న్యూరోసర్జరీ వైద్యబృందం ఈ నెల 6న శస్త్రచికిత్స నిర్వహించారు. జన్యుపరమైన, ఇతర కారణాల వల్ల ఇలా వస్తాయని తెలిపారు. పేషెంట్ ప్రతి నెల న్యూరోసర్జరీ విభాగానికి క్రమం తప్పకుండా రావాలని తెలిపారు. వైద్య సిబ్బందిని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, డాక్టర్ డి.రాధాకృష్ణన్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ యు.శ్రీహరి, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి అభినందించారు.

సాగర తీరం చెంత కైలాసగిరిపై నిర్మించిన గ్లాస్ బ్రిడ్జి రంగు రంగుల విద్యుత్ వెలుగులతో అందరినీ ఆకట్టుకుంటోంది. టవర్ త్రివర్ణ శోభితమై కనువిందు చేస్తోంది. త్వరలో ఇది ప్రారంభం కానుంది.

మొదటి పేజీ తరువాయి..

అదాని సిమెంట్ యూనిట్‌కు భూ కేటాయింపులు రద్దు చేయాలి

వల్ల గాలి, నీరు, భూగర్భ జలాలు కలుషితమవుతాయని, శబ్ద కాలుష్యం పెరుగుతుందని అన్నారు. భారీ వాహన రాకపోకలు పెరిగి ప్రమాదాలు, ప్రాణనష్టం అధికమవుతాయన్నారు. ఈ ప్రాంతం గుండా ప్రతి రోజూ వేల మంది ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ప్రయాణాలు సాగిస్తున్నారని, వారికి రక్షణ ఉండదని అన్నారు. అదానీ ప్రయోజనాల కోసం ప్రజల, జీవరాసుల ప్రాణాలను పణంగా పెట్టడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెంటనే జోక్యం చేసుకోవాలని, ఆ భూ కేటాయింపులు, అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుతో అదనపు కాలుష్యం తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కేవలం 60 మందికి పర్మినెంటు, 200 మందికి కాంట్రాక్టు ఉపాధి మాత్రమే లభిస్తుందని, అది కూడా స్థానికులకు ఇస్తారన్న గ్యారంటీ లేదని తెలిపారు. అదాని గంగవరం పోర్టు కాలుష్యం వల్ల ఇప్పటికే గంగవరం, గాజువాక, మల్కాపురం ప్రాంతాల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడిన విషయాన్ని గుర్తుచేశారు. ఇళ్ల లోపలకు రసాయనాలు, దుమ్ము, పొడరు వచ్చి చేరుతున్నాయని, మహిళలకు గర్భస్రావాలు అవుతున్నాయని అన్నారు. తాజాగా అదాని సిమెంటు పరిశ్రమ వస్తే ఈప్రాంత ప్రజల జీవితాలు మరింత దుర్భరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదానికి లాభాలు తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవని ఆచరణలో తేలిపోయిందన్నారు. గంగవరం పోర్టు కాలుష్యంతో అపార్ట్‌మెంట్లు, కాలనీల ప్రజలు, విద్యా సంస్థలు, వైద్య సంస్థలు నరకం చూస్తున్నాయన్నారు. అదానీ సిమెంట్ పరిశ్రమపై ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దుందుడుకుగా ముందుకెళ్తే ప్రజాందోళన తప్పదని హెచ్చరించారు. గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడ, గంగవరం, మల్కాపురం ప్రజలు ఆందోళనకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.

అదనపు బస్సుల పెంపునకు చర్యలు తీసుకోండి

విశాఖ జిల్లాలో ప్రయాణికులకు తగ్గట్టు రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి బస్సుల సంఖ్యను పెంచి ప్రజల కష్టాలు తీర్చాలని జగ్గునాయుడు విజ్ఞప్తి చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని తమ పార్టీ స్వాగతిస్తోందని తెలిపారు. అయితే ప్రస్తుత బస్సులతోనే ఈ పథకం అమలు చేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గంటల తరబడి నిలబడి ప్రయాణించాల్సి వస్తోందని, ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని చెప్పారు. డ్రైవర్, కండక్టర్ల సమస్యలు తీవ్రమయ్యాయన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ వద్దంటూ వినతి

గాజువాక : పెదగంట్యాడ మండలంలో అదాని సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని పెదగంట్యాడ తహశీల్దార్‌కు రామచంద్రనగర్ అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈ అనుమతులను రద్దు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావు, డి.రమణ, మోహనరావు, కమలాకరరావు పాల్గొన్నారు.

సమ్మిట్ల హంగామా..!

జరగకపోవడం, అతీగతిలేని సమీక్షలతో కాలయాపన మినహా విశాఖ ప్రజలకు ఈ సమ్మిట్లతో ప్రయోజనమేమీ లేదన్న వాదన సర్వత్రా వినిపిస్తోంది.

ఏర్పాట్ల పరిశీలన

ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే బీచ్ రోడ్డులోని ఎయు సాగరిక హాల్, కన్వెన్షన్ సెంటర్‌లను, ఇతర ప్రాంతాలను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పరిశీలించారు. బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించి, అధికారులకు సూచనలు చేశారు

అధ్యయన యాత్రకు జివిఎంసి కార్పొరేటర్లు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కార్పొరేటర్లు, పలువురు అధికారులు అధ్యయన యాత్రకు మంగళవారం విశాఖ నుండి బయలుదేరి వెళ్లారని జివిఎంసి కార్యదర్శి బి.వి.రమణ పత్రికా ప్రకటన లో తెలిపారు. మేయర్ పీలా శ్రీనివాసరావుతో పాటు 82 మంది కార్పొరేటర్లు, పలువురు అధికారులు మంగళవారం విశాఖ విమానాశ్రయం నుండి అధ్యయన యాత్రకు బయలుదేరారని తెలిపారు. వీరిలో 43 మంది మహిళా కార్పొరేటర్లు కూడా ఉన్నారు. కార్పొరేటర్ల బృందం సెప్టెంబర్ 16న విశాఖపట్నంలో బయలు దేరి 24వ తేదీ వరకూ జైపూర్, జోధ్‌పూర్, జైసల్మీర్, ఢిల్లీ ప్రాంతాల్లోని మున్సిపల్ కార్పొరేషన్లు అధ్యయనం చేసిన అనంతరం నగరానికి తిరిగి వస్తారని తెలిపారు. జివిఎంసి కార్యదర్శి బి.వి.రమణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాసుపల్లి కనక సాయికళ్యాణ్, రెవెన్యూ ఆఫీసర్ నాగేంద్ర కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ వి. నారాయణరావు, సహాయక ఇంజనీరు జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతుల ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న తొమ్మిది మంది పరిపాలన, విస్తరణాధికారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపిడిఒ)లుగా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ నియామక ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ద్వారా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్‌పి ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి.నారాయణమూర్తి మాట్లాడుతూ ఫీడర్ కేటగిరీ నుంచి ఈ ఉద్యోగోన్నతులు ఇవ్వబడ్డాయన్నారు. వారి వివరాలు వెల్లడించారు.

ఎమ్మెల్యే మెహ్రాజ్‌ను వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి -విశాఖ కలెక్టరేట్ : జమ్మూ కాశ్మీర్ ఆప్ ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ మంగళవారం ఆప్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కన్వీనర్ సీర రమేష్ మాట్లాడుతూ, మెహ్రాజ్ మాలిక్ జమ్మూ కాశ్మీర్ ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక ఆప్ ఎమ్మెల్యే అని, ప్రజాసమస్యలను ఎత్తి చూపుతున్నందుకే ఆయనను ప్రజా భద్రతా చట్టం (పిఎస్ఎ) కింద అక్రమంగా నిర్బంధించారని తెలిపారు.

భాగస్వామ్య సదస్సుకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ వేదికగా నవంబర్‌లో జరుగనున్న భాగస్వామ్య సదస్సుకు జివిఎంసి చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ కేతన్ గార్గ్ జివిఎంసి ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన భాగస్వామ్య సదస్సు జరిగే మూడో జోన్‌లోని ఆంధ్ర యూనివర్సిటీ మైదానం ప్రధాన వేదిక, ఇతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. నవంబర్‌లో విశాఖ వేదికగా జరుగనున్న భాగస్వామ్య సదస్సుకు ఎంతోమంది అతిథులు వస్తారని, అందుకు విశాఖ నగరాన్ని సుందరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖ ఎయిర్ పోర్టు నుండి హైవే మీదుగా రైల్వే స్టేషన్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ వరకు అవసరమగు ఏర్పాట్లుకు తగు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, ఆయా ప్రాంతాలలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలపై గ్రీన్ మ్యాట్‌లు కప్పేలా చర్యలు చేపట్టాలని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకరరావును ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, ఎమ్.మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజినీర్లు సంపత్ కుమార్, కె.శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు గంగాధర్, సుధాకర్, ఎసిపి మధుసూదన్ రావు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యేలకు వినతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ, సీతమ్మధార విలేకరులు

జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టు సంఘాల జెఎసి ప్రతినిధులు పలువురు నగర ఎమ్మెల్యేలకు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. సీతమ్మపేటలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు, ఉత్తర ఎమ్మెల్యే, బిజెపి శాసనసభ పక్ష నేత పి.విష్ణుకుమార్ రాజుకు, శివాజీపాలెంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే, జనసేన జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్‌కు వారు వినతులు అందజేసి సమస్యలపై చర్చించారు. ప్రెస్ అక్రిడేషన్ల జిఒ 84ను సవరించి స్థానిక దినపత్రికలకు అక్రిడేషన్లు పెంచాలని కోరారు. ఎన్నికల మ్యానిఫెస్టో హామీ మేరకు జర్నలిస్టులకు నాలుగు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు, ఇతర రాష్ట్రాలలో మాదిరిగా రూ.10 వేల చొప్పున పెన్షన్, ప్రమాద బీమా అందజేయాలన్నారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు నియంత్రణ కమిటీలను పునరుద్ధరించాలన్నారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ఎన్ఎ) అధ్యక్షుడు పి.సత్యనారాయణ, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కె.చంద్రమోహన్, ఎపిఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.కిరణ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు బాలభాను, పి.శంకర్, ఆర్.అబ్బాన్, ఎం.శ్రీహరి పాల్గొన్నారు.

పోర్టులో నెదర్లాండ్ బృందం పర్యటన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భారత్‌లోని నెదర్లాండ్స్ రాయబారి మారిసా గెరార్డ్స్ , నెదర్లాండ్స్ ఎంబసీ ప్రతినిధి బృందం మంగళవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. పోర్ట్ డిప్యూటీ ఛైర్‌పర్సన్ దుర్గేశ్‌కుమార్ దూబే, కార్యదర్శి టి. వేణుగోపాల్ ఇతర ముఖ్య అధికారులతో కలిసి రాయబారి బృందానికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పోర్ట్ కార్యకలాపాలు, వ్యూహాత్మక ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలను రాయబారి బృందానికి వివరించారు. పోర్ట్‌లో మౌలిక సదుపాయాలు, సరుకు నిర్వహణ సామర్థ్యం, ఆధునీకరణ, యాంత్రీకరణ చర్యలు, కవర్డ్ స్టోరేజ్ సౌకర్యాలు, సౌరశక్తి వినియోగం, పారిశ్రామిక అవసరాల కోసం ఎస్‌టిపితో నీరు పునర్వి నియోగం వంటి అంశాలను రాయబారికి వివరించారు. పోర్టులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, విశాఖపట్నం పోర్ట్ ద్వారా దిగుమతి, ఎగుమతి కార్యక్రమాలను మరింత అభివృద్ధి చేసే మార్గాలపై చర్చించారు. పోర్ట్ మేనేజ్ మెంట్‌ను నెదర్లాండ్స్ రాయబారి మారిసా గెరార్డ్స్ అభిన ందించారు

పోర్టు కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారంలో విశాఖ పోర్టు తరపున సహాయం అందించాలని, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మంగళవారం పోర్ట్ ఛైర్మన్ డాక్టర్ అంగముత్తును కోరారు. ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసారు. నియోజవర్గంలోని ఎస్ఎల్ కాలువ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. కాలుష్యం నివారణకు గ్రీన్ ఏర్పాటు చేయాలని కోరారు. పోర్టు కాలుష్యం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా ఎస్ఎల్ కాలువ పూర్తి చేయడానికి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. పోర్ట్‌ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
E.P 22/2024; O.S. 24/2023

పూడి సింహాచలం ......డిహెచ్ఆర్
మిరియాల సత్యనారాయణ @ సత్యం నాయుడు ......జే.డి.ఆర్

టు,
మిరియాల సత్యనారాయణ @ సత్యం నాయుడు S/o బలరామ్ నాయుడు, వెంకటాపురం గ్రామం, మునగపాల మండలం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబర్ అమలు ఇందలి డిహెచ్ఆర్ మీపై డిక్రీ బకాయి రాబట్టుటకు దాఖలు చేసిన అమలు **తే. 09.10.2025** దీని వాయిదా అయి ఉన్నది. ఆ దినము మీరు శ్రీ కోర్టు వారి యెదుట **ఉదయం 10.30 ని.** లకు స్వయము గా గాని, మీ అధీకృత ఏజెంట్ ద్వారా గాని హాజరై మీ వాదన దాఖలు చేసుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున పై దావా పరిష్కరించబడును.
(శ్రీ కోర్టువారి ఆదేశములతో)

తిరుపతి పాణిగ్రాహి
వాదితరపు న్యాయవాది
బొబ్బిలి

పేపర్ ప్రకటన
Notice Under Order 21 Rule 64 of CPC
మహారాజశ్రీ బొబ్బిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.E.P 91/2023, OS 5/2022

Between :
సత్రువు బానోజీరావు .....D.Hr
And :
బర్ల అప్పలనాయుడు ....J.Dr
To,
బర్ల అప్పలనాయుడు, S/o సూరినాయుడు, వ॥ 45 సం॥లు, నిడగల్లు గ్రామం, సీతానగరం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా. ప్రస్తుతం గ్రావిటీ జూనియర్ కాలేజీ, సూరజ్ టవర్స్, MVS Jewel Park బిల్డింగ్, అసిలమెట్ట, విశాఖపట్నం.

మీపై శ్రీకోర్టువారు జారీ చేసిన డిక్రీలో ప్రకారం సదరు డిక్రీ మొత్తం రాబట్టు నిమిత్తం సదరు అమలులో మీకు అండర్ ఆర్డరు 21 రూలు 64 సి.పి.సి ప్రకారం మీకు పలుమార్లు నోటీసులు పంపించినచో మీరు తెలిసి తీసుకోలేనందున, యీ పేపరు ప్రకటన మూలముగా నోటీసు ఆర్డరు వేసినందున, మీ తే 14-10-2025దీ ఉదయం 10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఎట్టి ఆక్షేపణలు యున్న యెడల శ్రీ కోర్టువారికి తెలియజేగలరు. లేని యెడల మీపై పరోక్షమున తీర్మానం చేయుదురు.
(యీ ప్రకటన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు ప్రచురించడమైనది)

వాయిదాతేదీ : 14-10-2025

ఇట్లు
గంటి గోపాలకృష్ణ శర్మ
అడ్వకేట్, బొబ్బిలి,
సెల్ : 9440192234

బొబ్బిలి
తే 16-9-2025దీ

NAME OF CHANGE

I, **CHINTAKAYALA RAJU** S/o **KORLAYYA** AGE 30 YEARS, HINDU, KOTHAPATNAM (VILLAGE), GOVINDAPALEM (POST), RAMBILL MANDLAM), ANAKAPALLI (DIST) **CHANGE MY NAME CHINTAKAYALA RAJU**, MY DATE OF BIRTH 26-04-1995, FOR ALL PURPOSES **OLD NAME : CHINTAKAYALA NOOKARAJU.**

IN THE HONOURABLE COURT OF THE I ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
I.A.110/2025 IN O.S.36/2025

Between
Nagamalli Nagar Plot Owners Welfare Association Regn. No.19/2017 represented By its President Sri Malla Satish Kumar **...Plaintiff**
And
Sri S. Faqruddin All Ahmed & 12 others **...Defendants**

NOTICE

Respondants:-
R 2. Sri Komanapalli Rajendra Singh, S/o. Late Kripanandam, aged about 68 years, R/o. D.No.150-1/C, MIG 72, Sector 1, MVP Colony, Visakhapatnam.
R12. Bayya Gnana Pradeep S/o. Subhash Chandra Sekhar, aged 36 years, residig at Door No. 45-57-17/5/1, City Towers, Flat No.16, Narasimha Nagar, Visakhapatnam City

Please take notice that the above named Petitioner/Plaintiff instituted the above suit for grant of permanent injunction along with the suit he also filed petition under Order 39 Rule 1 & 2 of CPC for grant of temporary injunction. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **22-09-2025 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Petition will be heard and determined in your absence basing on the material available in the court.

ALAJANGI RAMMOHAN
Advocate, Visakhapatnam
Cell No.9440119620

IN THE HONOURABLE COURT OF THE I ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
I.A.513/2025 IN O.S.36/2025

Between
Nagamalli Nagar Plot Owners Welfare Association Regn.No.19/2017 represented By its President Sri Malla Satish Kumar **...Plaintiff**
And
Sri S. Fagruddin Ali Ahmed & 12 others **...Defendants**

NOTICE

Respondants:-
R 2. Sri Komanapalli Rajendra Singh, S/o. Late Kripanandam, aged about 68 years, R/o. D.No.150-1/C, MIG 72, Sector 1, MVP Colony, Visakhapatnam.
R 12. Bayya Gnana Pradeep S/o. Subhash Chandra Sekhar, aged 36 years, residig at Door No. 45-57-17/5/1, City Towers, Flat No.16, Narasimha Nagar, Visakhapatnam City

Please take notice that the above named Petitioner/Plaintiff instituted the above suit for grant of permanent injunction along with the suit he also filed petition under Order VII Rule 14 A of CPC to receive documents. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **22-09-2025 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Petition will be heard and determined in your absence basing on the material available in the court.

ALAJANGI RAMMOHAN
Advocate, Visakhapatnam
Cell No.9440119620

IN THE HONOURABLE COURT OF THE I ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
O.S.36/2025

Between
Nagamalli Nagar Plot Owners Welfare Association Regn. No.19/2017 represented By its President Sri Malla Satish Kumar **... Plaintiff**
And
Sri S. Fagruddin Ali Ahmed & 12 others **...Defendants**

NOTICE

Defendants:-
D 2.Sri Komanapalli Rajendra Singh, S/o. Late Kripanandam, aged about 68 years, R/o. D.No.150-1/C, MIG 72, Sector 1, MVP Colony,Visakhapatnam.
D12.Bayya Gnana Pradeep S/o. Subhash Chandra Sekhar, aged 36 years, residig at Door No. 45-57-17/5/1, City Towers, Flat No.16, Narasimha Nagar, Visakhapatnam City

Please take notice that the above named Petitioner/Plaintiff instituted the above suit for grant of permanent injunction. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **22-09-2025 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Petition will be heard and determined in your absence basing on the material available in the court.

ALAJANGI RAMMOHAN
Advocate, Visakhapatnam
Cell No.9440119620

వాహనం దొంగతనం కేసులో జైలు శిక్ష

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారనే నేరం రుజువైనందున ఒక అసామికి మంగళవారం ఒకటో అదనపు ప్రధాన జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పి ప్రదీప్ ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. శిక్షతో పాటు వెయ్యి రూపాయలు జరిమానా కూడా విధించారు. జరిమానా చెల్లించన పక్షంలో నెల రోజులు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. సీనియర్ ఇన్‌ఛార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలిపల్లి ఆదినారాయణ అందించిన కథనం ప్రకారం... బాధితుడు 2024 డిసెంబరు 18వ తేదీన విశాఖపట్నంలోని టిపిటి కాలనీ, క్రీసెంటు టవర్స్ దగ్గర ఉన్న అపోలో మెడికల్ షాప్ ముందు తన ద్విచక్ర వాహనాన్ని పార్కు చేసి వెళ్లాడు. మందులు కొనుక్కొని వచ్చాక పార్కింగ్ స్థలంలో వాహనం లేదు. తన హోండా యాక్టివా బైక్ దొంగతనానికి గురైందని తెలుసుకొని ద్వారకానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.అప్పలరాజు కేసు నమోదు చేసి నిందితుడు కొట్టి శివను అరెస్టు చేశారు. బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారించిన న్యాయమూర్తి సదరు వ్యక్తిపై చోరీ అభియోగం రుజువైనందున పైవిధంగా శిక్షిస్తూ తీర్పు చెప్పారు.

భార్యను గాయపరిచిన వ్యక్తికి ఏడేళ్ల జైలు

ప్రజాశక్తి - లీగల్ : భార్యను అతి కిరాతకంగా గాయపరిచిన ఉమ్మడి విశాఖ జిల్లా జి.మాడుగుల మండలం నువ్వుసింగ్ పంచాయతీ వలసమామిడి గ్రామానికి చెందిన నిందితుడు సారే కొండబాబు (33)కు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మహిళా కోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు మంగళవారం తీర్పు చెప్పారు. జైలు శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా, అది చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

ప్రత్యర్థిపై రౌడీ షీటర్ల దాడి

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం మజ్జివలసలోని ఓ మద్యం దుకాణం వద్ద బర్త్ డే పార్టీ లో ఉన్న యువకుడ్ని మోటారు బైక్‌పై తీసుకెళ్లి అనుచరులతో కలిసి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఇద్దరు రౌడీ షీటర్లను భీమిలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి సిఐ బి.తిరుమల రావు కథనం ప్రకారం.. భీమిలి బ్యాంకు కాలనీకి చెందిన పవన్ (20) మండలంలోని మజ్జి వలస మద్యం షాప్ వద్ద ఉన్నాడు. అతని పుట్టిన రోజు సందర్భంగా అక్కడ పార్టీ చేసుకుంటున్నాడు. ఇదే అదునుగా భావించిన మండలంలోని తాటితూరు గ్రామానికి చెందిన రౌడీషీటర్ పతివాడ వినోద్ అదే గ్రామానికి చెందిన మరో రౌడీ షీటర్ పల్లా వెంకట ప్పారావును, మరికొంత మందితో కలిసి వచ్చి పవన్‌పై మూకుమ్మడిగా దాడి చేశారు. అంతటితో ఆగకుండా మద్యం దుకాణం నుంచి ఆ యువకుడ్ని బలవంతంగా బైక్‌పై నిర్మానుష్యమైన ప్రాంతంలోకి తీసుకెళ్లి మళ్లీ దాడి చేశారు. ఈ దాడిలో పవన్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే సంగివలస అనిల్ నీరు కొండ ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యుల సలహా మేరకు అతన్ని కెజిహెచ్‌కు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్‌కు, రౌడీ షీటర్ వినోద్‌కు మధ్య గత కొంత కాలంగా గొడవలు ఉన్నాయి. పాత కక్షల నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఇద్దరు రౌడీషీటర్లను భీమిలి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సిఐ బి.తిరుమలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గీతంలో నెదర్లాండ్ రాయబారి

ప్రజాశక్తి-మధురవాడ : భారత్ సహ నేపాల్, భూటాన్‌లకు నెదర్లాండ్ రాయబారిగా వ్యవహరిస్తున్న మేరిసా గెరార్డ్స్ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. నెదర్లాండ్స్ రాయబారితో పాటు ఎంబసి అధికారులు, ఇండో-డచ్ వాణిజ్య సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ, నైపుణ్యం గల మానవ వనరులను అందించడానికి బోధనతో పాటు పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గీతం అధ్యాపకులు 25కు పైగా పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారని, వారి పరిశోధనలకు 208 పేటెంట్‌లు పొందారని వివరించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో కలసి పనిచేయడానికి తాము ఆసక్తితో ఉన్నామన్నారు. నెదర్లాండ్ రాయబారి మేరిసా గెరార్డ్స్ మాట్లాడుతూ, భారత్‌తో తమకు దీర్ఘకాలిక సంబంధాలు ఉన్నాయని ముఖ్యంగా శక్తి వనరులు, పర్యావరణం, రక్షిత మంచినీరు, పట్టణాభివృద్ధి, సాంకేతిక ప్రగతి వంటి అంశాలలో పరస్పర సహకారంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. భారత దేశంలో 300కు పైగా డచ్ భాగస్వామ్య కంపెనీలు నిర్వహణలో ఉన్నాయని తెలిపారు. గీతం వంటి విశ్వవిద్యాలయాలతో నెదర్లాండ్‌లోని విశ్వవిద్యాలయాలు కలసి పనిచేయడానికి గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. విశాఖలోని ప్రాచీన డచ్ కట్టడాల పునరుద్ధరణకు, అధ్యయనానికి గల అవకాశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ విభూతి సచ్చదేవ్, గీతం స్కూల్ ఆఫ్ లా ఇన్‌చార్జి డీన్ ఎ.రాజేంద్రప్రసాద్, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ, గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అరుణ్‌కుమార్, జిమ్‌సర్ కళాశాల డీన్ డాక్టర్ విఎస్‌పి.రావు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పోతిన సన్యాసిరావు

ప్రజాశక్తి-మధురవాడ : విశాఖ జిల్లాలో 1967, 1972లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలు మన్ననలు పొందిన పోతిన సన్యాసిరావు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచారని పలువురు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కొనియాడారు. మధురవాడ జంక్షన్‌లోని పోతిన సన్యాసిరావు విగ్రహం వద్ద సిపిఐ, మధురవాడ క్వారీ సొసైటీ ఆధ్వర్యాన ఆయన వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రైతు నాయకునిగా, సిపిఐ జిల్లా కార్యదర్శిగా, ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించిన ఆయన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని కొనియాడారు. మధురవాడలో 12 ఎకరాలలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏర్పాటుచేశారని, ఈ ప్రాంతంలో వైద్యం, రహదారుల సౌకర్యం కల్పించారని తెలిపారు. మధురవాడ ఏరియాలో అటవీ అధికారులు కట్టెలు కొట్టుకొని జీవిస్తున్న శంభువానిపాలెం, బక్కన్నపాలెం, రేవళ్లపాలెం తదితర గ్రామాలలోని పేదల ఇబ్బందులపై పోరాటం నడిపి వారికి అండగా నిలబడ్డారని, విశాఖ ఉక్కు ప్రభుత్వం రంగంలో ఏర్పాటుకు కృషి చేసి, భూములిచ్చిన నిర్వాసితులకు ఉపాధికోసం కృషిచేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మరుపిళ్ల పైడిరాజు, పిళ్ల అప్పన్న, వాండ్రాసి రవికుమార్, మొల్లి లక్ష్మణరావు, పోతిన శ్రీనివాసరావు, వాండ్రాసి అప్పలరాజు, పోతిన హనుమంతురావు, వాండ్రాసి సత్యనారాయణ, పి.తిరుమలరావు పాల్గొన్నారు.

కళాశాల వ్యవస్థాపక దినోత్సవంలో కరెస్పాండెంట్ నరసింగరావు, విద్యార్థులు

కఠోర శ్రమ ద్వారానే లక్ష్య సాధన

ప్రజాశక్తి -తగరపువలస : కఠోర శ్రమ ద్వారానే ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని స్థానిక శ్రీకృష్ణా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ బి.నరసింగరావు స్పష్టం చేశారు. చిట్టివలసలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కళాశాల వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువుకోవాలన్న తపన ఉన్న పేద విద్యార్థులకు తమ విద్యా సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇంటర్ తొలి ఏడాదిలో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఉన్నత చదువులు చదివి, ఉన్నతోద్యోగాల్లో స్థిరపడి సమాజాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులను కోరారు. ఎంత స్థాయికి వెళ్లినా తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ సూర్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ తాతారావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తర్లువాడలో ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పరిశీలన

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని తర్లువాడ గ్రామ వ్యవసాయ క్షేత్రాలను రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ రాయుడు మంగళవారం పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను సందర్శించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా 365 రోజుల సాగు విధానం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ఎఫ్ఎ చక్రవర్తి, మోడల్ మేకర్ రామారావు రూపొందించిన ఎటిఎం ఎ గ్రేడ్ మోడళ్లను కూడా పరిశీలించారు. మోడళ్లలో వేసిన పంటల వివరాలు, వాటి మార్కెటింగ్ విధానం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎ.మోహనరావు, జిల్లా మోడల్ మండల అధికారి గణేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నేరాలు ఘోరాలు

వృద్ధుడు దారుణ హత్య

ప్రజాశక్తి -గోపాలపట్నం : పశువులు కాస్తూ పాల వ్యాపారం చేస్తున్న ఓ వృద్ధుడిని 22 ఏళ్ల యువకుడు దారుణంగా హత్యచేశాడు. జివిఎంసి 89వ వార్డు పరిధి ఎల్లపువానిపాలేనికి చెందిన బీసెట్టి పరదేశి (79) పశువులు కాసుకుంటూ పాల వ్యాపారం చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం పశువుల కోసం ఎస్‌సి.కాలనీ శివారు ప్రాంతంలోకి పరదేశి వెళుతుండగా వెనుక నుంచి అలమండ నితీష్ (22) వచ్చి వృద్ధుడిని మెడ పట్టుకొని కిందకి పడేశాడు. పక్కనే ఉన్న ఇటుక బెడ్డతో ముఖంపై అనేక పర్యాయాలు కొట్టి కొట్టి చంపేశాడు. అటువైపుగా వెళ్తున్న మరో వ్యక్తి ఈ ఘటనను చూసి పోలీసులకు సమాచారం అందించాడు. గోపాలపట్నం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అలమండ నితీష్‌ను అదుపులో తీసుకుని విచారించగా నితీష్‌కు మతిస్థిమితం లేదని తెలిసింది. బీసెట్టి పరదేశి, అలమండ నితీష్ ఒకే గ్రామస్తులు కావడంతో తరచూ కూర్చుని కబుర్లు చెప్పుకునే వారిని స్థానికులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా నితీష్‌కు మతిస్థిమితం లేకపోయినప్పటికీ, ఎవరిని ఏమీ అనలేదని, పరదేశి కుటుంబానికి నితీష్ కుటుంబానికి మధ్య ఎటువంటి తగాదాలు కూడా లేవని చెబుతున్నారు.

పరదేశి (ఫైల్ ఫొటో)

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని తునివలస గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. మంగళవారం తెల్లవారుజామున ఆలయం తెరిచేందుకు చావక్రాలు వెళ్లగా తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించారు. సమీపంలో ఉన్న వారిని ఆమె పిలిచి విషయం తెలియజేశారు. అమ్మవారు ఆలయం హుండీలోని ఆదాయాన్ని మాత్రమే చోరీ చేశారు. రూ.లక్ష విలువ చేసే వెండి కిరీటం ఉన్నప్పటికీ దొంగలించలేదు. దీనిపై పోలీసులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం నుండి క్లూ టీం వచ్చి ఆలయంలో ఆధారాలు సేకరించారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : పెదబొడ్డేపల్లి పంచాయతీ ఆఫీస్ వద్ద ఓ ఇంటిలో జరిగిన చోరీ కేసులోని ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని టౌన్ సీఐ గోవిందరావు తెలిపారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం.. పెదబొడ్డేపల్లిలో ఉంటున్న ఉద్దండం దేవుడులమ్మ ఇంటి పెరటిలో బ్రష్ చేస్తుంది. ఆ సమయంలో వెనుక నుండి దుర్గ భవాని అనే మహిళ వచ్చి దేవుడులమ్మ మెడలోని పుస్తుల తాడు లాక్కొని వెళ్తున్న సమయంలో కాపాడుకునే ప్రయత్నంలో దేవుడులమ్మ కింద పడటంతో తలకు దెబ్బ తగిలింది. దుర్గభవాని తప్పించుకొని పారిపోయింది. గాయాలపాలైన దేవుడులమ్మను ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా మంగళవారం దుర్గా భవానితో పాటు ఈ కేసులో బంటు భాస్కరరావుని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 28.530 గ్రాముల బంగారు తాడును స్వాధీనం చేసుకుని ఇద్దరినీ రిమాండ్ కు తరలించామని సిఐ గోవిందరావు తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి-యలమంచిలి : పట్టణంలోని టిడ్కో కాలనీ సమీపంలోని నూతిలో వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం ఉదయం గుర్తించారు. మృతుని సంచిలో ఉన్న గుర్తింపు కార్డును బట్టి అతని బంధువుల ఫిర్యాదు మేరకు మృతుడిని అప్పికొండ రమణగా పోలీసులు గుర్తించారు. దీనిపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సబ్ ఇనస్పెక్టర్ సావిత్రి తెలిపారు. బంధువులిచ్చిన సమాచారం మేరకు మృతుడు రమణ టాక్సీ నడిపేవారని, భార్యతో 15 ఏళ్ల క్రితమే విడిపోయి స్థానిక ఫైర్ ఆఫీసు కాలనీలో తల్లి దగ్గర ఉండేవాడని పేర్కొన్నారు. మద్యానికి బానిసై తల్లిని కొట్టేవాడని, ఇతని బాధలు భరించలేక తల్లి అచ్యుతాపురంలోని కూతురు దగ్గరకు వెళ్లి పోవడంతో దిక్కులేనివాడయ్యాడని తెలిపారు. తిండికి కూడా కరువై సోమవారం సాయంత్రం అప్పికొండ జోగినాయుడు నూతిలో పడి చనిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అతని బంధువుల సమాచారం ప్రకారం మృతుడు కొంత కాలంగా మతిస్థిమితం లేక తిరుగుతూ తిండికి కూడా కరువై ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని భావిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సేంద్రీయ కూరగాయల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న శ్యామల, లావణ్య

ఇంటి వద్ద సేంద్రీయ కూరగాయలు

ప్రజాశక్తి -గాజువాక : ఇళ్ల వద్ద సేంద్రీయ పద్ధతిలో కాయగూరలు పెంచుకోవచ్చని సిటిజ వనమాలి గార్డెనింగ్ గ్రూప్ పిలుపునిచ్చింది. గోపాలపట్నం బాలా నాచురల్ ప్రాంగణంలో కాయగూరల పెంపకంపై అవగాహన కల్పించారు. సిటిజ వనమాలి గోపాలపట్నం ఇన్‌ఛార్జి శ్యామల, లావణ్య ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమానికి 40కి పైగా మిద్దెతోట పెంపకందారులు హాజరయ్యారు. వీరందరూ ప్రతి నెలా ఎవరో ఒకరి ఇంటిదగ్గర కలుసుకొని తమ వద్దన్న మొక్కలు, విత్తనాలు పరస్పరం ఇచ్చి పుచ్చుకునే విధానంలో మిద్దె తోట పెంపకం చేపడుతున్నారు. సభ్యులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకుంటారు. పురుగు మందులు వాడకుండా కేవలం సేంద్రీయ విధానంలోనే కూరగాయలు, ఆకుకూరలు ఎలా పెంచుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ పోటీల్లో గెలిచిన వారికి వివిధ రకాల మొక్కలను బహుమతులుగా అందజేశారు. సేంద్రీయ పద్ధతుల్లో మిద్దె తోట పెంపకం చేపట్టాలని ఆసక్తి ఉన్నవారందరూ ప్రతి నెలా నిర్వహించే ఈ సమావేశానికి హాజరు కావచ్చని, ఉచితంగా విత్తనాలు, నారు మొక్కలు అందజేస్తామని శ్యామల, లావణ్య తెలిపారు.

ప్రసాదుల శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

ప్రసాదుల శ్రీనివాస్‌కు సన్మానం

ప్రజాశక్తి -గాజువాక : ఎపిఐఐసి డైరెక్టర్‌గా నియమితులైన ప్రసాదుల శ్రీనివాసును ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన గాజువాక తెలుగుదేశం కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కరణం కనకారావు, ప్రధాన కార్యదర్శి చట్టి వెంకటరమణ, కోశాధికారి సిహెచ్.ప్రసాద్, గిరి, లెనిన్, దుర్గారావు పాల్గొన్నారు.

వికలాంగులకు వీల్‌చైర్ల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

గోపాలపట్నం : హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ప్రాంగణంలో పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులకు వీల్ చైర్లను ఎమ్మెల్యే గణబాబు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులకు ప్రభుత్వ సహాయం అందేలా కృషిచేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ హెచ్ఆర్ డిజిఎం కిరణ్, విఆర్‌ఓ కాళీ, ఏడీ కె.కవిత, అంగ దుర్గప్రశాంతి పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభంలో ఉన్న ప్రయివేటు పాఠశాల వాస్తవి విద్యాపీఠ్ ప్రాంగణంలో స్వతంత్ర సమరయోధులు రూపాకుల విశాలాక్షి కుమారుడు రూపాకుల రవికుమార్ ఆధ్వర్యాన వికలాంగులకు ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు.

పాఠశాలల్లో సదుపాయాల కల్పన

ప్రజాశక్తి -ములగాడ : పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, మెరుగైన విద్యా ప్రమాణాలతో ఉన్నత స్థాయిలో రేటింగ్ పెంచాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు కోరారు.. శ్రీహరిపురం, మల్కాపురంలోని జివిఎంసి ప్రైమరీ, ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలనడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో తరగతి గదులు కొరత ఉందని, సెప్టిక్ ట్యాంక్ లీకు కావడం వల్ల దుర్వాసన వస్తోందని ఉపాధ్యాయులు వివరించారు. దీనిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే వెంటనే మాట్లాడారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట కూటమి నాయకులు అంగా దుర్గప్రశాంతి ఉన్నారు.

ఆరో రోజుకు కాంట్రాక్టు కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ ఉక్కు నిర్వాసితులు, కాంట్రాక్టు కార్మికుల తొలగింపుపై ఉక్కు కాంట్రాక్టు లేబర్ యూనియన్ ఆధ్వర్యాన సేఫ్టీ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసనలు ఆరో రోజూ మంగళవారమూ కొనసాగాయి. ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకొచ్చి సేఫ్టీ నిర్వహించి స్టీల్ ప్లాంట్‌లో పనికి పెట్టడంతో ఉపాధి కోల్పోయిన కాంట్రాక్టు కార్మికులు, నిర్వాసితులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ నిరసన చేపట్టారు. తొలగించిన నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, ఎన్నో సంవత్సరాల నుంచి పనిచేస్తున్న, అనుభవం ఉన్న కాంట్రాక్టు కార్మికుల్ని కాదని కొత్త వారిని తీసుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే ప్రమాదముందని నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులు చెబుతున్నారు. సిఐటియు కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకుడు నమ్మి రమణ, ఎఐటియుసి నాయకుడు మంత్రి రవి, భాస్కరరావు, వంశీకృష్ణ, సంజీవరావు, కోన రమణ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీసు వాహనాలకు అడ్డుగా నిలబడి ఎవరిని లోపలికి వెళ్లడానికి వీలు లేదంటూ రోడ్లపైనే బైఠాయించారు.

పారిశుధ్య పనుల్లో అలసత్వం వద్దు

ప్రజాశక్తి-సీతమ్మధార : పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వం వద్దని జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్ అధికారులను ఆదేశించారు. జివిఎంసి 3, 5 జోన్ల పరిధిలోని వార్డుల్లో ఆయన పర్యటించారు. నరసింహనగర్ రైతు బజార్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజారోగ్యం దృష్ట్యా అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు నిర్ణీత సమయానికే విధుల్లో ఉండి పనులను నిర్వహిస్తూ నగరంలో ఎక్కడా వ్యర్థాలు లేకుండా చూడాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శుల హాజరును (ఎఫ్ఆర్ఎస్) పరిశీలించారు. దీర్ఘకాలంగా విధులకు దూరంగా ఉన్న పారిశుధ్య కార్మికుల వివరాల జాబితా సిద్ధం చేసి అందుకు ప్రత్యామ్నాయంగా తదుపరి చర్యలు చేపట్టాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, బి.రాముకు ఆదేశించారు. నరసింహనగర్ రైతు బజార్ వద్ద వ్యర్థాలు ఎక్కువగా ఉంటాయని, ఉదయం, సాయంత్రం రెండు పూటలా వ్యర్థాలు తరలించేలా నిత్యం చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇఎన్‌వి.నరేష్‌కుమార్‌ను కమిషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో శానిటరీ సూపర్‌వైజర్ జనార్ధన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మజ్జి సన్యాసిరావుకు నివాళి

సన్యాసిరావు, లక్ష్మి దంపతుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆనందపురం : జనసేన విశాఖ జిల్లా రూరల్ కార్యదర్శి మజ్జి శ్రీను తల్లిదండ్రులు కీర్తిశేషులు సన్యాసిరావు, లక్ష్మి సంస్మరణ సభ ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేశారు. భీమిలి నియోజకవర్గం జనసేన నాయకులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. సన్యాసిరావు దబ్బంద కరణం, ఎడ్మిన్‌గా అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామినాయుడు, జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు, కృష్ణయ్య, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి జోన్- 5లో అనధికారి నిర్మాణాలను ఎసిపి తిరుపతిరావు పర్యవేక్షణలో తొలగించారు. 43, 51 వార్డుల్లో టిపిబిఒ పవన్, సూర్య, పర్యవేక్షణలో శ్లాబులకు పాక్షికంగా రంద్రాలు పెట్టారు. ఎటువంటి అక్రమ నిర్మాణ పనులు జరక్కుండా చూడాలని ఎసిపి తిరుపతిరావు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ, జివిఎంసి నుంచి తీసుకున్న అనుమతుల ప్రకారం నిర్మాణాలు చేసుకోవాలని చెప్పారు. అనధికారికంగా నిర్మాణాలు చేపడితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు


జన్మదిన వేడుకల్లో బొత్స చంద్రశేఖరరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాయి ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బొత్స చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు మంగళవారం హెచ్.బి.కాలనీ సమీపంలోని మయూరి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ తనపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనతి కాలంలోనే తమ సంస్థ కస్టమర్ల నమ్మకాన్ని చూరగొని ఎదిగిందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తను ఈ స్థాయికి రావడానికి సహకరించిన ఖాతాదారులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు. రానున్న రోజుల్లో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానన్నారు. వేడుకల్లో సంస్థ సిబ్బంది, ఖాతాదారులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

రైతులకు రుణాల పంపిణీ

ప్రజాశక్తి - ఆనందపురం : డిసిసిబి ఆనందపురం బ్రాంచిలో మంగళవారం ఐదుగురు రైతులకు మొత్తం రూ.6 లక్షల రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సిఇఒ డివిఎస్.వర్మ, జనరల్ మేనేజర్ అన్నపూర్ణ, బ్రాంచి మేనేజర్ సీత నాగలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ఆనందపురం, వేములవలస పిఎసిఎస్ చైర్మన్లు పాండ్రంగి అప్పలరాజు, రౌతు నాగరాజు, ఆనందపురం, వేములవలస సిఇఒలు నారాయణరావు దశావతారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందపురం పిఎసిఎస్ చైర్మన్ పాండ్రంగి అప్పలరాజు పుట్టినరోజు నిర్వహించారు. అప్పలరాజును డిసిసిబి సిఇఒ వర్మ సన్మానించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

వార్డులో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 51వ వార్డు పరిధి ఏకలవ్య కాలనీలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు మంగళవారం పర్యటించారు. కాలనీలో ఉన్న పలు సమస్యలను స్వయంగా పరిశీలించారు. వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీచేశారు. కాలనీలో ఖాళీ స్థలంలో యుపిహెచ్‌సి, కమ్యూనిటీ హాలు నిర్మాణంతో పాటు సీసీ రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వర రావు, నాయకులు లోహిత్‌రావు, సనపల కీర్తి, గుడివాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి- ఆనందపురం : భవన నిర్మాణ పనిలో ప్రమాదానికి గురైన యువకుడి కుటుంబానికి జై జవాన్ ఫౌండేషన్ సాయం అందించింది. ఆనందపురం గ్రామానికి చెందిన సూరిశెట్టి పైడిరాజు (19) తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు కడుపుకు మూడు ఆపరేషన్లు చేయించుకోవాల్సి వచ్చింది. దీనికోసం పెద్ద మొత్తంలో హాస్పిటల్ ఖర్చులు చేయడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న జై జవాన్ ఫౌండేషన్ సభ్యులు స్పందించి దాతల సహకారంతో రూ.5,100 సేకరించి పైడిరాజు తల్లికి ఇంటివద్దే అందజేశారు. అదనంగా భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్, డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, సెక్రటరీ ముడసల కార్తీక్, జనరల్ సెక్రటరీ ఇమంది శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, కుప్ప శ్రీను, కుప్ప సూరిబాబు, ముడసల దేవి, ముడసల బద్రి, చుక్క బంగారి పాల్గొన్నారు.

పొట్నూరు హైస్కూల్లో హిందీ దివస్

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పొట్నూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటలు, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందీశ్వరరావు గురునాయుడు, నారాయణ మూర్తి, అప్పలనాయుడు, శ్రీను పాల్గొన్నారు.

22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి- పెపగుంట : శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీశ్రీత్రిపురసుందరీ సమేత త్రిపురాంతక స్వామి ఆలయంలో ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి వి.త్రినాధరావు తెలిపారు. ఈ పూజలలో నేరుగా పాల్గొనే భక్తులు దేవస్థానం కార్యాలయంలోని పిఆర్ఓ ఆఫీస్ కౌంటర్ వద్ద రూ.1,000 చెల్లించి టికెట్ పొందవచ్చని పేర్కొన్నారు.

కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

విఒఎల ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

వెలుగు డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ (విఒఏ)లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, సంబంధం లేని వర్క్స్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్లు) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక డిఆర్‌డిఎ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీనికి ముందు అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సిఐటియు కార్యాలయం నుంచి డిఆర్డిఏ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రూపాదేవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విఒఏలకు ఉరితాడుగా ఉన్న మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేస్తానన్న కూటమి ప్రభుత్వ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలన్నారు. లబ్ధిదారులతో గేదెలు కొనుగోలుకు యూరియా సర్వేలకు, పెన్షన్ డ్యూటీలకు ఇలా సంబంధం లేని అనేక పనులు వివోఏలతో చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవికి వినపత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, విఒఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటలక్ష్మి , కోశాధికారి సిహెచ్ ఎల్ఎన్ రాజేష్, 24 మండలాల నుంచి వందలాది మంది విఒఎలు పాల్గొన్నారు.

విశాఖ డిఆర్‌డిఒ ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న విఒఎలు

ఎంవిపి.కాలనీ : వెలుగు వివోఏల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన మంగళవారం ఎంవిపి కాలనీ వద్ద ఉన్న డిఆర్డిఏ పిడి ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ మూడు నెలల బకాయి జీతాలు చెల్లించాలని, మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, సెల్ ఫోన్లు ఇచ్చే వరకు ఆన్లైన్ పనులు కేటాయించరాదని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సెల్ ఫోన్లు ఇవ్వకుండా 26 రకాల యాప్ వర్కులు చెప్పడం దారుణమన్నారు. 24వ తేదీన రాష్ట్ర స్థాయిలో జరిగే మీటింగ్‌లో సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు పి.మణి, కంచమ్మ, అపర్ణ, శ్రీలక్ష్మి, పార్వతి, శారద, శ్యామల, వెంకటలక్ష్మి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్

హస్తకళలు, చేతివృత్తులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో హస్తకళలు, చేతివృత్తులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రెండో రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ ఏటికొప్పాక లక్క బొమ్మల తయారీకి అవసరమైన అంకుడు కర్ర సరఫరాకు అటవీ శాఖ ద్వారా విత్తనాలు సేకరించి జిరాయతీ, ఉమ్మడి భూములలో పెంపకానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా కొత్తగా ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ల నిర్మాణానికి ప్రస్తుతం అనుమతి లేదని, అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఎఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడలో ఏఐవైఎఫ్ నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త సదస్సులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వియ్యపు రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సదస్సు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి 3000 చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గొర్ల అప్పలరాజు, బాలి బోయిన సురేష్, నాయకులు ఈగల గోపి సురేష్, బోయిన నారాయణరావు, భర్నికాన సాయి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్, భవిష్యత్తు రక్షణపై అవగాహన

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ జి.రామచంద్రరావు పర్యవేక్షణలో ఎస్సై దివ్య మంగళవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్, భవిష్యత్ రక్షణపై అవగాహన కల్పించారు. సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ కార్యక్రమం కరాటే ట్రైనర్ కిషోర్ కుమార్ నిర్వహించారు. శక్తి యాప్, సైబర్ నేరాలు, డ్రగ్స్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టాలు వంటి అంశాలపై విద్యార్థులకు తెలియజేశారు. ప్రత్యేకంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, మహిళలపై జరిగే నేరాలు, చట్టపరమైన రక్షణలు గురించి అవగాహన కల్పించారు.

డిసిసిబి చైర్మన్‌ను కలిసిన దేముడు

ప్రజాశక్తి-సబ్బవరం : ఉమ్మడి విశాఖ జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కోన తాతారావు, సెంట్రల్ బ్యాంక్ సీఈవో డివిఎస్ వర్మను సబ్బవరం పిఎసిఎస్ చైర్మన్ గండి దేముడు, డైరెక్టర్లు పల్లా తాతారావు, బొబ్బర కన్నారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్ప గుచ్ఛాలిచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సబ్బవరం పిఎసిఎస్ సీఈవో గొంప రమణ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-కశింకోట : పిఎం సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. మండలంలోని బయ్యవరం గ్రామంలో సూర్యఘర్ యోజన పథకంపై గృహ వినియోగదారులకు మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న కొణతాల మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా బయ్యవరం ఎంపికైన తరుణంలో ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఉన్నామన, గ్రామం నుండి సుమారు 80 మంది సౌర విద్యుత్తు ఏర్పాటుకు ముందుకొచ్చారని తెలిపారు. అధికారులతో, బ్యాంకింగ్ వారితో మాట్లాడి రుణ సదుపాయం కల్పిస్తామన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

ఎంపిడిఒగా ఉద్యోగోన్నతి పొందిన ధర్మాను సత్కరిస్తున్న దృశ్యం

ధర్మాకు ఎంపిడిఒగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ డిప్యూటీ ఎంపీడీవో ధర్మాకు ఎంపిడిఒగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు ఆయన్ను ఏఎస్ఆర్ జిల్లా ముంచింగిపుట్టి మండలం ఎంపీడీవోగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పలు పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. మరింత ఉన్నత స్థాయిలో సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : అంగన్వాడీ కేంద్రాల్లో నెలరోజుల పాటు 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ పిఒ లలిత కుమారి తెలిపారు. ఈనెల 17 నుండి వచ్చే నెల 16వ తేదీ వరకు ఈ కార్యక్రమాల పట్టిక అంగన్వాడీ కేంద్రాల్లో ప్రదర్శిస్తామన్నారు. ముఖ్యంగా తల్లులు చిన్నారుల్లో స్థూలకాయం నివారణకు చక్కెర నూనె వినియోగం తగ్గించడం, బాల్యదశ సంరక్షణ - అక్షరాలు నేర్పించడం, శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, పోషణ సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం ప్రోత్సహించడం, గ్రామీణ శక్తికి మార్గం- పోషణకు బలమైన పునాది తదితర అంశాలతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

డిసిసిబి చైర్మన్‌కు సత్కారం

ప్రజాశక్తి-పాయకరావుపేట : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్ కోన తాతారావును జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ మేరకు తోట నగేష్‌ను పట్టణంలోని బృందావనంలో గల ఆయన స్వగృహంలో తాతారావు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, ఎస్.నర్సాపురం సర్పంచ్ మంచాల గోపి, అరట్లకోట సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, దేవాది మంగాదేవి, నాయకులు ఇంజరపు సూరిబాబు, ఐఎన్ మూర్తి, పెంకే శ్రీను, కర్రి శ్రీను, కొమిరాల నాగార్జున పాల్గొన్నారు.

డిసిసిబి చైర్మన్ కోన తాతారావును సత్కరిస్తున్న దృశ్యం

పలు స్టాప్‌ల్లో ఆగని ఆర్టీసీ బస్సులు

ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని పలు బస్ స్టాప్‌ల్లో ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేయడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా నునపర్తి జంక్షన్ వద్ద ఆర్‌టిసి డ్రైవర్లు బస్సులను ఆపకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "స్టాప్ లేదంటూ" డ్రైవర్లు చెప్పడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో 400వై, 400ఆర్ బస్సులు నునపర్తి జంక్షన్ వద్ద ఆగేవి. కానీ స్త్రీ శక్తి పథకం అమలైన తరువాత పెరిగిన రద్దీ నేపథ్యంలో డ్రైవర్లు స్టాప్ దాటి వెళ్తున్నారని, దీంతో కాలేజీలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. కొంతమంది కాలినడకన, మరికొంతమంది సైకిళ్లపైనా నునపర్తి జంక్షన్‌కు వచ్చి బస్సు ఎక్కుతుంటారు. ఇంత కష్టపడి వచ్చి బస్ స్టాప్‌లో నిల్చుంటే డ్రైవర్లు బస్సులు ఆపకపోవడంతో బొట్టవానిపాలెం వరకు నడుచుకుని వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నునపర్తి బస్ స్టాప్‌లో ఆగని ఆర్టీసీ బస్సు

దీంతో తమ పిల్లలు కాలేజీకి వెళ్లి రావడం కష్టంగా మారిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. నునపర్తి జంక్షన్‌తో పాటు పరవాడ పోలీస్ స్టేషన్ ఎదురుగా బసవతారక రామనగర్, గౌతు లచ్చన్ననగర్, కొత్త గొర్లెవానిపాలెం, చింతల గొర్లెవానిపాలెం, జాజులవానిపాలెం గ్రామాల బస్ స్టాప్‌ల్లో బస్సులు ఆపడం లేదని ఆయా గ్రామాల ప్రయాణికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి అధికారులు వెంటనే చర్యలు తీసుకొని నునపర్తి జంక్షన్‌తో పాటు పై గ్రామాల బస్ స్టాప్‌ల్లో బస్సులు ఆగేలా చూడాలని, పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సు సంఖ్యలో పెంచాలని పలువురు కోరుతున్నారు.

బస్ స్టాప్‌లు ఏర్పాటు చేయాలని ఐద్వా నిరసన

ప్రజాశక్తి-పరవాడ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్‌పి హైస్కూల్, జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, టిడ్కో కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్ పరిధిలో బస్ స్టాప్‌లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఐద్వా ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కాలనీల ప్రజలు ఎండలో ఎండిపోతూ, వర్షంలో తడుస్తూ బస్ స్టాప్‌కు నడిచి వెళ్లినా బస్సు ఎక్కే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యార్థం వెంటనే ఉచిత బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. ఐద్వా మండల నాయకులు బంగారమ్మ, తుంపాల అన్నపూర్ణ మాట్లాడుతూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సమస్యపై స్పందించి కాలేజీ పరిధిలో బస్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో సీత, రాజకుమారి, సరోజిని, రమణమ్మ, లక్ష్మి, కే.లక్ష్మి, సీతమ్మ, వరలక్ష్మి, సాయివెంకటి, రమ, అరుణ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యాన నిరసన తెలుపుతున్న మహళలు

ఘనంగా ఓజోన్ దినోత్సవం

మాట్లాడుతున్న కూటమి నాయకులు

ఎల్లయ్య గ్రోయిన్‌కు రూ.1.19 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చొరవతో మండలంలోని తుమ్మపాల వద్దనున్న ఎల్లయ్య గ్రోయిన్ మరమ్మతులకు కోటి 19 లక్షల రూపాయలు మంజూరైనట్లు కూటమి నాయకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎల్లయ్య గ్రోయిన్ చైర్మన్ బుద్ధ మహాలక్ష్మి నాయుడు, తుమ్మపాల ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), గంగుపం జగదీష్, బంటు రవి, పులి కాలవ చైర్మన్ పిళ్లా కొండయ్య నాయుడు, చెర్లోపల కాలవ చైర్మన్ బుద్ధ తాతారావు, పీలా సీతారాం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కొణతాల రామకృష్ణ ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రైతులకు సాగునీరు అందించే నీటి వనరులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పీలా విశ్వేశ్వరరావు, ఎల్లయ్య ఛానల్ డైరెక్టర్లు కాండ్రేగుల అప్పల శీను, మల్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులకు కొత్త ఇ-పాస్ యంత్రాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : చౌక ధరల దుకాణాలకు అధునాతన ఇ-పాస్ యంత్రాలను సరఫరా చేస్తున్నట్లు జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి తెలిపారు. స్థానిక జెసి కార్యాలయ ఛాంబరులో మంగళవారం రేషన్ డీలర్లకు ఇ-పాస్ యంత్రాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా జెసి జాహ్నవి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని 1069 చౌకధరల దుకాణాలకు అధునాతన ఇ-పాస్ పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పంపిణీ అధికారి కెవిఎల్ఎన్ మూర్తి, ఎఎస్ఒలు, రేషను షాపు డీలర్లు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

ప్రజాశక్తి-కశింకోట : పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు తప్పనిసరి వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.రామ్మోహనరావు అన్నారు. కశింకోటలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్, ఎంపీటీసీ నడిపల్లి గంగాభవాని, పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్. చైతన్యమణి పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వేయించాలని బుచ్చయ్యపేట వెటర్నరీ డాక్టర్ జే.పద్మజ సూచించారు. మంగళవారం బుచ్చయ్యపేటలో పశువులకు టీకా కార్యక్రమాన్ని సర్పంచ్ సుంకర లక్ష్మి ప్రారంభించారు. తొలి రోజు 92 పశువులకు టీకాలు వేసినట్లు డాక్టర్ పద్మజ తెలిపారు.

పోస్టర్ విడుదల

చోడవరం : గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం చోడవరంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, వెటర్నరీ డాక్టర్లు అచ్యుతరావు, ఎంపీటీసీ కే రూపాదేవి, నాయకులు సకురు కోటేశ్వరరావు, నామాలహరి, ఎలక మల్లి బాబు, లక్ష్మణరావు, గుమ్మాల సత్తిబాబు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు తదితరులు

కోటవురట్ల మండల పాములవాకలో మానవహారం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాల ఆవరణలో మంగళవారం 31వ అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పి.అనురాధ, ఎన్ఎస్ఎస్ యూనిట్ల అధికారులు సూరిబాబు, బిఎంవిపి. నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటవురట్ల : ప్రతి ఒక్కరూ ఓజోన్ పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని పాములవాక జెడ్‌పి హైస్కూల్ హెచ్ఎం రామారావు అన్నారు. ఓజోన్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓజోన్ పొర పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం మానవహారం చేశారు.

కశింకోట : మండలంలోని నర్సింగబిల్లి జెడ్‌పి హైస్కూల్‌లో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ముందుగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రవి కుమార్, ఉపాధ్యాయలు బివి.లక్ష్మి, సారధి, విశాలాక్షి పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోస్టర్స్, పెయింటింగ్ ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, కెమిస్ట్రీ విభాగం హెచ్ఓడి డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : స్థానిక కొత్తపేట హైస్కూల్లో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో మొక్కలు నాటాలని ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వైవి.రమణ, ఉపాధ్యాయులు కుందూరు రాజు, కిరణ్, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలంలో ఉద్దండపురం జెడ్‌పి హైస్కూల్‌లో హెచ్ఎం నాగన్న దొర, సైన్స్ ఉపాధ్యాయురాలు సీతా కుమారి, స్థానిక గురుకులం ప్రిన్సిపల్ ఉషారాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, గొడుగులతో ర్యాలీ చేపట్టారు.

నర్సీపట్నం టౌన్ : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు పిలుపునిచ్చారు. గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పిఆర్‌టియు నేత గోపీనాథ్ నేతృత్వంలో విద్యార్థులు పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ వివి రమణ, టౌన్ సిఐ గోవిందరావు పాల్గొన్నారు.

గొలుగొండ : స్థానిక మండల మోడల్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓజోన్ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఎంపీడీఓ బాబురావు తెలిపారు.

రోలుగుంట : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గొడుగులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం శేషగిరిరావు, ఉపాధ్యాయులు పివిఎం.నాగజ్యోతి, పీటీ గోవింద్ పాల్గొన్నారు.

తగరపువలస : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ దినోత్సవ థీమ్‌గా సైన్స్ నుండి గ్లోబల్ యాక్షన్‌గా నిర్ణయించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీవాణి తెలిపారు.

యలమంచిలిలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, టీచర్లు

సీతమ్మధార : ఓజోన్ పొర పరిరక్షణ మన బాధ్యత అని సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశి ప్రభ పేర్కొన్నారు. రేసపువానిపాలెంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి అధ్యక్షతన అంతర్జాతీయ ఓజోన్ డే నిర్వహించారు. పోర్టు ట్రస్టు అందజేసిన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెవి రత్నం, ఐ.కృష్ణకుమారి, హేమ, భాస్కర్ పాల్గొన్నారు.

మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి మాట్లాడుతూ ఓజోన్ పొర నాశనం అయితే అతినీలలోహిత కిరణాలు భూమిని తాకి జీవరాశుల ఉనికిని నష్టపరుస్తాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నీరజ్‌మిశ్ర, డాక్టర్ కె.సూరేష్‌కుమార్ డాక్టర్ కె.లక్ష్మీనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

భీమునిపట్నం : ఓజోన్ పొర ప్రాధాన్యంపై స్థానిక ప్రభుత్వ డైట్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పాత బస్టాండ్ వరకు సాగిన అనంతరం మానవహారం నిర్మించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్, లెక్చరర్ అల్లా ఉద్దీన్ పాల్గొన్నారు.

లీగల్ : బీచ్ రోడ్డులోని గాయత్రీ విద్యా పరిషత్ ఎంఎల్‌బిటి పాఠశాలలో ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.మధురవాణి ఓజోన్ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో అపరిశుభ్రత

దోమలకు నెలవుగా పరిసరాలు

ఆసుపత్రి ఆవరణలో చెత్తాచెదారం పోగుపడి ఉన్న దృశ్యం

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

స్థానిక ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రిలో అపరిశుభ్రత నెలకొంది. ఆసుపత్రిలో రోగులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి. కానీ ఇక్కడ దోమలు, దుర్వాసనలు రోగులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎక్కడికక్కడ చెత్త గుట్టలు, నిల్వ నీటి కారణంగా దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉందని పలువురు రోగులు వాపోతున్నారు. పరిశుభ్రత కోసం ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి ఏటా కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా, ఆసుపత్రి ప్రాంగణం మాత్రం శుభ్రత లేక నిండా చెత్తగా ఉండటం పట్ల రోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లిస్తే సరిపోదని, వారి పనితీరుపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రోగుల వార్డులు, మల్టీ స్పెషాలిటీ బ్లాకులు, మాతా-శిశు విభాగం చుట్టూ దుర్వాసన కూడిన వాతావరణం కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో రోగులు చికిత్సకంటే ఎక్కువగా వ్యాధుల బారిన పడే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే జిల్లా ఆసుపత్రి అని, లోపల అడుగు పెడితే పరిస్థితి వేరేలా ఉంటుందని వాపోతున్నారు. వెంటనే శుభ్రతపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత లోపాలపై అధికారులు సమగ్రంగా సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటేనే రోగులకు నిజమైన ఉపశమనం లభించనుంది.

నానో ఎరువులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కోటవురట్ల : నానో ఎరువులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పిఎసిఎస్ అధ్యక్షులు వేచలపు జనార్ధన అన్నారు. మండలంలోని పాములవాక గ్రామంలో మంగళవారం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నానో ఎరువులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా పనిచేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి సరోజిని, ఆత్మ ఏటీఎం సత్యవేణి, టిడిపి నేత భాస్కర్‌రావు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని ఆరిపాక పంచాయితీలో రైతులకు రైతు సేవా కేంద్రంలో మంగళవారం యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాళ్ళ శ్రీను, ఆడారి నాగరాజు, పిన్నంరాజు సత్యనారాయణరాజు, రామకృష్ణ రాజు, ఆడారి వెంకీ, శరగడం శివ సత్యనారాయణ, బొడ్డేటి కాశి సూర అప్పారావు, దొడ్డి శ్రీను, మళ్ల వెంకటరమణ, మళ్ల నాగభూషణం, చైతన్య, హార్టికల్చర్ అసిస్టెంట్ సేవిత, కార్యదర్శి పైడిరాజు, పాల్గొన్నారు.

కెజిబివిని సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి-వడ్డాది : జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావు నాయుడు మంగళవారం వడ్డాది కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, కిచెన్ స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువులపై ఆరా తీశారు. నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. ఆయన వెంట బుచ్చియ్యపేట ఎంఈఓ కాశీ విశ్వేశ్వరరావు, కమిటీ ఛైర్మన్ ఎడ్ల సత్యవేణి, కేజీబీవీ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సంషాద్ బేగం సిబ్బంది ఉన్నారు.

కెజిబివిని పరిశీలిస్తున్న డిఇఒ అప్పారావునాయుడు

రెండో విడత కిడ్నీ పరీక్షలు

ప్రజాశక్తి-అనకాపల్లి : కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వివిధ గ్రామస్తుల ప్రజలకు రెండో విడత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తెలిపారు. ఆగస్టు నెలలో మొదట విడతగా మాటూరు, మాకవరం, మామిడిపాలెం, ఊడేరు, సంపత్‌పురం, వేట జంగాలపాలెం, చింతనిప్పుల అగ్రహారం, సుందరయ్య పేట, కుంచంగి, రొంగలివానిపాలెం గ్రామాల ప్రజలు ఉచితంగా కిడ్నీ సంబంధ సమస్యలపై స్క్రీనింగ్ పరీక్షలు చేసి 2670 శాంపిల్స్ కలెక్ట్ చేసినట్లు చెప్పారు. రెండో విడతగా ప్రత్యేకమైన వైద్య శిబిరం ఏర్పాటు చేసి కిడ్నీ సంబంధిత మెడికల్ స్క్రీనింగ్ పరీక్షలు కేంద్రం నిర్వహించి 45 మంది కిడ్నీ వ్యాధికి గురైన వారిని గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. నెఫ్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ నవీన్ పర్యవేక్షణలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు చికిత్స ఆధారిత మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్‌పై భగ్గు

▸పోలీసులు తీరుపై నిరసన గళం
▸మూడో రోజూ కొనసాగిన మత్స్యకారుల ఆందోళన

ప్రజాశక్తి - నక్కపల్లి:బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేసి మత్స్యకారుల బతుకులను నాశనం చేయొద్దని అఖిలపక్ష పార్టీల నాయకులు తెలిపారు. నక్కపల్లి మండలంలోలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే నిరాహార దీక్షలు మంగళవారం 3వ రోజుకు చేరింది. వర్షం సైతం లెక్కచేయకుండా మత్స్యకారులు ఆందోళన కొనసాగించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, వైసిపి నేత కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు మత్స్యకారులు సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. బల్క్ డ్రగ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. పోలీసుల తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ, బల్క్ డ్రగ్ పార్కును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు పోరాడే హక్కు లేదా అని ప్రశ్నించారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే మత్స్యకారుల బతుకులు బుగ్గిపాలు అవుతాయన్నారు. ఇప్పటికే పరవాడ, అచ్యుతాపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫార్మా కంపెనీలతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. విష తుల్యమైన పరిశ్రమలన్నీ సముద్ర తీర ప్రాంతాల్లోనే ఏర్పాటు చేసి మత్స్యకారుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు మాట్లాడారు. మత్స్యకారులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే భయందోళనకు గురిచేయడం సమంజసం కాదన్నారు.ఏం చేశారని 35 మందిపై కేసులు నమోదు చేశారని పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల ఆంక్షలకు భయపడే ప్రసక్తే లేదని మత్స్యకారులకు అండగా నిలబడి పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు.

వైసిపి నేత,కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ ఆందోళనకారులపై పోలీసులు కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపిటీసీ సభ్యులు పిక్కి సత్తియ్య, గ్రామ సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం.రాజేష్, దార్ల ఉమాదేవి,మత్స్యకార నాయకులు మైలపల్లి మహేష్ బాబు, ఎరిపిల్లి నాగేశ్వరరావు (నాగేష్),పేర్ల నల్ల, పిక్కి తాతీలు,పిక్కి గంగరాజు, వాసుపల్లి శివ, మాజీ సర్పంచ్ పిక్కి రాంబాబు, గోసల సోమేష్, చేపల సోమేష్,గోసల రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు సమస్యను తెలియజేస్తున్న అప్పలరాజు

ప్రజాశక్తి- నక్కపల్లి:బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు వ్యతిరేకిస్తూ రాజయ్యపేటలో మత్స్యకారులు తలపెట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మంగళవారం సాయంత్రం నర్సీపట్నం ఆర్డిఓ వీవి రమణ, తహసిల్దార్ నరసింహమూర్తి సందర్శించారు. ఆందోళన ఎందుకు చేస్తున్నారో మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, మత్స్యకారులు మాట్లాడుతూ, బల్క్ డ్రగ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే హెటిరో పరిశ్రమ వ్యర్థ జలాలు సముద్రంలో కలవడంతో మత్స్య సంపద నశించిపోయి ఉపాధి కోల్పోయి రోడ్డును పడ్డామన్నారు. కంపెనీ కాలుష్యం కారణంగా అనేక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నామని, బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే తమ ఉనికికే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. మత్స్యకారుల జీవన విధానం, ఉపాధి దృష్టిలో పెట్టుకుని బల్క్ డ్రగ్ ఏర్పాటును విరమించుకోవాలని కోరారు. రాతపూర్వకంగా తెలిపితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆర్డిఓ అన్నారు. ఆయన వెంట సిఐ కుమారస్వామి, ఎస్ ఐ సన్నిబాబు ఉన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

మత్స్యకారులపై నిర్బంధాన్ని ఖండిస్తూ నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : నక్కపల్లి మండలంలోని రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడుతున్న మత్స్యకారులపైనా, వారికి మద్దతుగా ఉన్న సిపిఎం నాయకులపైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తూ మంగళవారం అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు మాట్లాడుతూ బల్క్ డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా శాంతియుతంగా దీక్షలు చేస్తున్న మత్స్యకారులపై పోలీసులు కేసులు పెడతామని బెదిరించి వారిని భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బల్క్‌డ్రగ్ పార్కు ప్రమాదకరమని చెప్పి వారి పోరాటంలో పాల్గొన్న టిడిపి నాయకులు నేడు అధికారంలోకి రాగానే మాటమార్చడమంటే మత్స్యకారులను మోసం చేయడమే అవుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, నాయకులు పి.చలపతి, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్యాయం చేయొద్దు

బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేసి గంగపుత్రులకు అన్యాయం చేయొద్దు. ఇప్పటికే స్థానిక కంపెనీ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. మత్స్యకారులు సముద్రం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మత్స్యకారులతో ప్రభుత్వం ఆటలాడుకుంటుంది. ఇది సరైనది కాదు.

గోసల కాసులమ్మ,
జడ్పిటిసి సభ్యురాలు

ఐక్య పోరాటం

గ్రామానికి ఆనుకుని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల మేమంతా తీవ్రంగా నష్టపోతాం. దీనికి వ్యతిరేకంగా తామంతా ఐక్య పోరాటం చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే హెూం మంత్రి అనిత దృష్టికి సమస్యను తీసుకువెళ్లాం.పోలీసులు అక్రమ కేసులు ఎత్తివేయాలి. బల్క్ డ్రగ్ పార్కు నిలుపుదల చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తాం.

పిక్కి సత్తియ్య,
గ్రామ ఎంపిటీసీ సభ్యులు

ఎంతటి పోరాటానికైనా సిద్ధం

బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ ఎంతటి పోరాటానికైనా సిద్ధం.కేసులకు భయపడేది లేదు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే నక్కపల్లి ప్రాంతం సర్వనాశనం అవుతుంది. హెూం మంత్రి అనిత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కంపెనీ వెదజల్లే కాలుష్యం గురించి మాట్లాడారని, ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

దార్ల ఉమాదేవి,
గుడివాడ, ఎస్.రాయవరం మండలం

అనిత నమ్మించి మోసం చేశారు

హెూంమంత్రి వంగలపూడి అనిత నమ్మించి మోసం చేశారు. పాయకరావుపేట నియోజక వర్గంలో నక్కపల్లి మండలం రాజయ్య పేటలో 2 వేల మెజారిటీ ఇచ్చాం. గంగపుత్రులకు అండగా నిలుస్తుందని భావించాం.

కోడ కాశీరావు,
మత్స్యకారుడు

బొడ్డేపల్లి ప్రధాన కూడలి వద్ద రోడ్లపై ప్రవహిస్తున్న నీరు

చినుకు పడితే తప్పని అవస్థలు

ప్రజాశక్తి-నర్సీపట్నం:వర్షం పడితే పెదబొడ్డేపల్లి లో ఐదు రోడ్ల జంక్షన్ వరకు చిత్తడిగా మారుతోంది. దీంతో వాహనదారులు, వ్యాపారస్తులు అవస్థలు పడుతున్నారు. మంగళవారం కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్డుపై నుంచి నీరు నిలిచి పోయింది. అత్యధికంగా వర్షం కురిస్తే ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బొడ్డేపల్లి వరకు మాత్రమే కాకుండా పలు ప్రాంతాలలో ఇదే పరిస్థితి నెలకొనడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, నర్సీపట్నం మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాలు పూర్తిగా కావస్తున్నా మురుగునీటి వ్యవస్థకు సరైన చర్యలు చేపట్టక పోవడంతో పట్టణ ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు.

దోమ తెరలు ఇస్తున్న వైద్యసిబ్బంది, నేతలు

దోమ తెరల పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పప్పుశెట్టిపాలెం పంచాయతీ జమ్మాదేవిపేటలో మంగళవారం దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం సత్యవతి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ దోమ తెరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దోమ తెరలను వినియోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెల్లపు కొండలరావు పాల్గొన్నారు.

మోతాదుకు మించి యూరియా వాడొద్దు

ప్రజాశక్తి-నర్సీపట్నం:ప్రస్తుత ఖరీఫ్ సీజనకు సంబంధించి అత్యధికంగా రైతులకు యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు నర్సీపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారిని విజయలక్ష్మి తెలిపారు, మండల వ్యాప్తంగా 2,445 హెక్టార్లలో వరి సాగు చేస్తుండగా దాదాపుగా అన్ని ప్రాంతాలలో వరినాట్లు పూర్తయ్యా యని, రైతు లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా యూరి యాను అందు బాటులో ఉంచుతున్నట్లు తెలిపారు, వాస్తవానికి మండల వ్యాప్తంగా వరి సాగు కు సంబంధించి 458.43 టన్నులు అవసరం కాగా ఇంతవరకు రైతు సేవా కేంద్రాల్లో 100 టన్నులు, రిటైల్ దుకాణాల్లో 572 టన్నులు సరఫరా చేసినట్లు తెలిపారు. మోతాదుకు మించి యూరియా వాడటం మంచిది కాదని రైతులు గ్రహించాలని ఈ సందర్భంగా కోరారు.

పంపిణీ చేస్తున్న ఎఒ

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని లింగంపేట గ్రామంలో రేషన్ డీలర్ మరిస స్వామి నాయుడు, వీఆర్వో కృష్ణ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, లింగందొరపాలెం మాజీ సర్పంచ్ గడ్డం సత్యనారాయణ, బూత్ కన్వీనర్ కొరుప్రోలు దొరబాబు పాల్గొన్నారు.

చీడికాడ:మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ కొల్లి సూర్యనాయుడు, పంచాయతీ కార్యదర్శి పట్నాల గోపి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పరవాడ:మండలంలోని తానాం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పంచకర్ల ప్రసాద్, గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ, మాజీ ఎంపీపీ పైల జగన్నాథరావు, నాయకులు వర్రి వెంకటరమణ పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని అచ్చెర్ల గ్రామంలో సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్‌తో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విఆర్ఒ కోటా శివ గణేష్, డీలర్ మదిని ఈశ్వరరావు, కూటమి నాయకులు నైనంశెట్టి రమణారావు, దొడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : మండలంలోని కేపీ అగ్రహారంలో ఎంపీటీసీ దేవర అప్పారావు ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. బంగారుమెట్ట, ఎల్బీపురం చిన్న అప్పన్నపాలెం తదితర గ్రామాల్లోనూ పంపిణీ జరిగింది

బుచ్చయ్యపేటలో కార్డులు ఇస్తున్న నేతలు

యుటిఎఫ్ రణభేరి జాతాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యాన ఈ నెల 19వ తేదీన చేపట్టే రణభేరి బైక్ జాతాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పలుచోట్ల ప్రచారం నిర్వహించారు.

ఆనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బైక్ జాతాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ, విద్యారంగంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, 11వ పిఆర్‌సి బకాయిలు, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు చెల్లించాలని, 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌వి.కిరణ్‌కుమార్, భాస్కర్, ఎంవిఎస్.ప్రసాద్, గొండెల రాజు, మహేష్, భానుప్రసాద్, కోదండ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : ఆనందపురంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రవేశిస్తున్న రణభేరి బైక్ జాతాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు నెల్లి సుబ్బారావు పిలుపునిచ్చారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గాజువాక మండలశాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు ఆధ్వర్యాన మంగళవారం వడ్లపూడిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యాన ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు ఈ జాతా జరుగుతుందని వివరించారు. 19వ తేదీ సాయంత్రం గాజువాకలో సభ ఉంటుందని, దీన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పలుచోట్ల ఈ జాతాలో పాల్గొన్న నాయకులను అరెస్టు చేయడాన్ని గాజువాక మండల శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.విజయకుమారి, కె.నూకరాజు, టి.అప్పారావు, ఎమ్‌డి రిజ్వాన్, కె.మురళీకృష్ణ, ఎమ్‌డి.అబ్దుల్ హక్, బి.సుగుణ పాల్గొన్నారు.

ఆనందపురం, గాజువాకల్లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సత్యవతి, ఆటో కార్మికులు

ఆటో కార్మికుల చలో విజయవాడను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-రావికమతం: సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 18న చేపట్టే చలో విజయవాడ కార్యక్రమానికి ఆటో కార్మికులందరూ భారీ సంఖ్యలో తరలి రావాలని సిఐటియు మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి పిలుపునిచ్చారు. గోడపత్రికను ఆటో కార్మికులు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఫ్రీ బస్సు పథకం లేకుండా ఆటో కార్మికులందరికీ ఏడాదికి పది వేల రూపాయలు ఇచ్చేవారన్నారు. నేటి ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనికి తాము వ్యతిరేకము కాదని, ఆటో కార్మికులను కూడా ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులకు ఏడాదికి 15 వేలు ఇస్తానని చెప్పడం సమంజసం కాదన్నారు. ఫ్రీ బస్సులతో ఆదాయాన్ని కో ల్పోయారని, ఏడాదికి 30,000 రూపాయలు ఆటో కార్మికులందరికీ అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక యూనియన్ అధ్యక్షుడు వరహాలబాబు, పెంటారావు, నాయుడు, అప్పారావు, సతీష్ పాల్గొన్నారు.

ఈ - పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి -నక్కపల్లి: రైతులందరూ ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ అన్నారు. నక్కపల్లిలో మంగళవారం ఈ పంట నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందే పథకాలు పొందేందుకు తప్పనిసరిగా ఈ పంట నమోదు కావాలన్నారు. మండలంలో సుమారు 4350 ఎకరాలు వరి సాధారణ సాగు కాగా, ఇప్పటికీ 4050 ఎకరాల్లో సాగు పూర్తయిందన్నారు. సుమారు 14500 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు ఉందన్నారు. ఆయా గ్రామాల్లో జాయింట్ అజమాయిషీ ద్వారా గ్రామ రెవెన్యూ అధికారి,గ్రామ సర్వేయర్లు, రైతు సేవా కేంద్ర సిబ్బంది ఈ -పంట నమోదు చేస్తున్నారన్నారు. ఈ పంట నమోదైన రైతులు ఈ కే వై సీ కూడా చేయించుకోవాలని ఉమా ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు గాయత్రి, సత్యనారా యణ, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నమోదు చేస్తున్న వ్యవసాయ అధికారులు

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఏఎల్.పురం మేజర్ పంచాయతీ స్థానిక వైయస్సార్ కాలనీలో డ్రైనేజీ పనులకు సర్పంచ్ లోచల సుజాత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డ్రైనేజీ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన జెడ్పీటీసీ గిరిబాబుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు మామిడి కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు చిటికెల వివేకానంద నాయుడు, మజ్జి సత్యనారాయణ, కోలాంకి కొండబాబు, కాళ్ల లక్ష్మణ్, భర్ణికల రమణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంతోనే సమాజ ఆరోగ్యం

ప్రజాశక్తి-అనకాపల్లి : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం భారత ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ స్వస్థ నారి సశక్క్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశంలోనిఇ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్లచే ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బిపి, షుగర్, గర్భిణీ స్త్రీలు తనిఖీలు వ్యాధి నిరోధక టీకాలు, సికిల్ సెల్, రక్తహీనత, మహిళ ఋతు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన పోషణ, రక్తదానం, క్షయ వ్యాధి నిర్ధారణ, ఆయుష్ సర్వీస్, మానసిక వైద్య సేవలు సంబంధించి వ్యాధి నిర్ధారణ క్యాంపులో 46 కేంద్రాలలో 17వ తేదీన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి : మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అన్నారు. ఈ పథకానికి సంబంధించి గోడ పత్రికను తన ఛాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వ్యాధులను ముందుగా గుర్తించి, అవసరమైన ఆరోగ్య సేవలను సకాలంలో అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.హైమావతి, జిల్లా ఇమ్యునైజేషను అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వీరజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరస్తున్న జెసి జాహ్నవి, డిఎంహెచ్ఒ హైమావతి తదితరులు

యూరియా కోసం రైతుల పడిగాపులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : యూరియా కోసం మండలంలోని ఉప్పవరం గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ఒక్కసారిగా రైతులందరూ సచివాలయానికి రావడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కోసం నరేంద్రపురం, ఉప్పవరం, మల్లవరం, ఎర్రవరం తదితర గ్రామాలకు చెందిన రైతులు తరలివచ్చారు. వరి పంటకు ఇప్పుడు యూరియా వేయకపోతే వరద ముప్పు ఏర్పడి పంట నీట మునిగిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాని రైతులకు అవసరాలకు తగ్గ నిల్వలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు కౌలు రైతులకు భూ యజమానులు భూమి పత్రాలను ఇవ్వటానికి ముందుకు రాకపోవడంతో వారు సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులందరికీ యూరియా సరఫరా చేయాలని వైసిపి నేత పిన్నమరాజు రవీంద్ర డిమాండ్ చేశారు.

ఉప్పవరం సచివాలయం ఆవరణలో నిరీక్షిస్తున్న రైతులు

పోలీసు స్టేషన్‌ను సందర్శించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌ను అనకాపల్లి డిఎస్పీ ఎం.శ్రావణి మంగళవారం సందర్శించారు. స్టేషన్లోని పలు రికార్డులను, ఫైల్స్‌ను పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాపర్టీ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వాహన తనిఖీ చేపట్టాలని సూచించారు. వడ్డాది బ్రిడ్జిపై అధిక బరువు గల వాహనాలు వెళ్తే జరిమానాలు విధించాలన్నారు. కార్యక్రమంలో కొత్తకోట సిఐ జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీసులతో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రావణి

పరిశీలిస్తున్న అధికారులు

ఇంటింటా చెత్త సేకరించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి: ఇంటింటా చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని ఎంపీడీవో డి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు తెలిపారు. మండలంలో గుల్లిపాడు లో మంగళవారం ఇంటింటా చెత్తను సేకరించి విధానాన్ని పరిశీలించారు. గ్రీన్ అంబాసిడర్లకు పలు సూచనలు చేశారు. సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు సూచించారు.